ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 88 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 11 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లతో
# మళ్లీ అధికారం మాదే

### రైతు ఆశీర్వాద సభలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### బహిరంగ సభలో కీలక వ్యాఖ్యలు... అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి

*"బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని ఆయన చెల్లెలే చెబుతున్నారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల నుంచి ఆయన డబ్బులు తీసుకున్నారని చెల్లెలే చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే ఏ పథకాన్ని రద్దు చేయలేదు. నిరుద్యోగుల కలను కేసీఆర్ నెరవేర్చలేదు. మా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 67 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఆడబిడ్డలకు చీరల పంపిణీ చేసేందుకూ వాళ్లు కమీషన్లు తీసుకున్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. భట్టి కోరిక మేరకు మధిరకు ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తున్నా. 20 ఎంపీ సీట్లు గెలిచి కాంగ్రెస్ అధిష్ఠానానికి బహుమతి ఇస్తాం. 5 లక్షల మందితో త్వరలో రాహుల్‌గాంధీతో ఖమ్మంలో సభ పెడతాం" - రేవంత్ రెడ్డి*



**ఖమ్మం, జులై 10 (ప్రభాత ఉదయం)**

వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2029 మే, జూన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ యత్నిస్తోందన్న రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, పార్లమెంట్ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయని వెల్లడించారు. భద్రాచలం రాముడి మీద ఒట్టు, వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్, అతని బంధువులు, దొంగ సర్వేలను ఓడిస్తామని సవాల్ చేశారు. ప్రతిపక్షాలను ఓడించేందుకు రోజూ 18 గంటలు పని చేస్తామని, కేసీఆర్ కుటుంబాన్ని మళ్లీ ఓడించే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, రైతు భరోసా నిధులను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు.

సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే తన గుండె పులకిస్తోందన్న సీఎం, రాజకీయంగా తనకు పాలమూరు ప్రాణమని, తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా ..మిగతా 2లో



### భద్రాద్రి రాముడి సాక్షిగా ఇచ్చిన
## సంపూర్ణ రుణమాఫీ హామీ
# ఏమైంది?

### సీఎం వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 10 (ప్రభాత ఉదయం)**

ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు.

"రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైంది? రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా? ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నారు రేవంత్‌రెడ్డి?కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై రాజకీయంగా పోరాడండి.. రైతులపై కక్ష తీర్చుకోవద్దు. అన్నదాతల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదు" అని హరీశ్‌రావు అన్నారు.

# అయోధ్య అక్రమాలపై 31న విచారణ

### శ్రీరామ విరాళాల అవినీతిపై సుప్రీంలో పిటీషన్.. స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్



**న్యూఢిల్లీ, జులై 10 (ప్రభాత ఉదయం)**

అయోధ్యలోని ప్రతిష్ఠాత్మక శ్రీరామ మందిరంలో విరాళాల లెక్కింపులో జరిగినట్లు చెప్తున్న అక్రమాల వ్యవహారం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. ఈ విరాళాల చోరీపై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు జూలై 13 న విచారించనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ తో దర్యాప్తు జరిపించాలని కోరుతూ నరేంద్ర కుమార్ గోస్వామి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయోధ్య రామాలయ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఆర్థిక లావాదేవీలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తో ఆడిటింగ్ చేయించాలని ఆయన కోరారు. ఇదే అంశంపై అజయ్ కుమార్ రాయ్, దినేష్ కుమార్ యాదవ్ కూడా కోర్టును ఆశ్రయించారు. మరోవైపు, ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు..మిగతా 2లో



## ఆశలన్నీ కర్ణాటక జలాశయాలపైనే

- కృష్ణా బేసిన్‌లో ఆలస్యంగా ప్రారంభమైన వరదలు
- కర్ణాటక జలాశయాలపైనే తెలుగు రాష్ట్రాల ఖరీఫ్ ఆశలు
- మహారాష్ట్రలో భారీగా కురుస్తున్న వర్షాలు
- అల్మటి డ్యాంకు భారీగ వరద రాక
- నిరాశపరిచిన జూన్.. జూలై, ఆగస్టుపైనే ఆశలు
- ఎగువన భారీ వర్షాలు కురిస్తేనే జూరాల, శ్రీశైలం, సాగర్‌కు వరద

2

### నేడు మహేంద్రగిరి
## జల ప్రవేశం

### హాజరుకానున్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్

### స్వదేశీ పరిజ్ఞానం, స్వావలంబనతో నిర్మాణం

**విశాఖపట్నం జులై 10 (ప్రభాత ఉదయం)**

ప్రాజెక్ట్ 17ఏలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఆరవ స్టెల్త్ ఫ్రిగేట్ అయిన మహేంద్రగిరి ని 2026 జూలై 11న విశాఖలో తూర్పు నౌకాదళంలోకి ప్రవేశపెట్టడానికి భారత నౌకాదళం సిద్ధంగా ఉంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరగనున్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం, రక్షణలో స్వావలంబన, స్వదేశీ యుద్ధనౌకల నిర్మాణం దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణంలో మరో మైలురాయిగా నిలుస్తుంది. భారత నౌకాదళానికి చెందిన యుద్ధ నౌక రూపకల్పన బ్యూరో అంతర్గతంగా రూపొందించి, ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించిన ..మిగతా 2లో





### న్యాయాధికారి గారూ..
# నా ఆదేశాలు పాటించండి

### సుప్రీంకోర్టులో సంచలన ఘటన

### చీఫ్ జస్టిస్‌పై పత్రాలను విసిరికొట్టిన పిటీషనర్

### పిటీషనర్ మమ్మల్ని ఆజ్ఞాపిస్తారా అంటూ ధర్మాసనం ఆగ్రహం



**న్యూఢిల్లీ, జులై 10 (ప్రభాత ఉదయం)**

భారత అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక అనూహ్య, షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. కోర్టుకు స్వయంగా హాజరైన ఒక పిటిషనర్ తీవ్ర ఆగ్రహంతో ధర్మాసనంపైకే కేసు పత్రాలను విసిరేసి, న్యాయమూర్తులను దుర్భాషలాడాడు. జూలై 10జరిగిన ఈ ఘటన సుప్రీంకోర్టు ప్రాంగణంలో తీవ్ర కలకలం రేపింది. న్యాయమూర్తులు జస్టిస్ కె.వి. విశ్వనాథన్, జస్టిస్ అలోక్ అరధేలతో కూడిన ధర్మాసనం ఎదుట ఈ కేసు విచారణకు వచ్చింది. లాయర్ లేకుండా ..మిగతా 2లో

## డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్

### వడ్డీ లేని రుణాలపై
### డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన



2

### చర్లపల్లి జైలు నుంచి
## బండి భగీరథ్ విడుదల

### హైకోర్టు బెయిల్ మంజూరు



**హైదరాబాద్, జులై 10 (ప్రభాత ఉదయం)**

పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో బండి భగీరథ్ చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి శుక్రవారం మధ్యాహ్నం విడుదలయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల కాపీలు జైలు అధికారులకు అందిన అనంతరం అన్ని న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేసి ఆయన్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జైలు వద్దకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు చేరుకుని భగీరథ్‌కు స్వాగతం పలికారు. బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు పలు కీలక షరతులు విధించింది. దర్యాప్తు అధికారులకు పూర్తిగా సహకరించాలని, సాక్షులను లేదా ఫిర్యాదుదారులను ఎలాంటి ప్రభావానికి గురిచేయరాదని స్పష్టం చేసింది. అలాగే విచారణకు అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

# వచ్చే ఎన్నికల్లో 117 సీట్లతో మళ్లీ అధికారం మాదే

**మొదటి పేజీ తరువాయి...**

పని చేసిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో ఎన్నికలకు వస్తున్నారని, వారిని ఎలా ఎదుర్కోగలరని కొందరు తనను ప్రశ్నించారని గుర్తు చేశారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని ఆనాడే చెప్పానని, ఎన్నికల్లో తమ పార్టీకి 64 సీట్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో మరో రెండు సీట్లు వచ్చాయన్నారు.

పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశాం : బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వస్తాయని చేవెళ్ల సభలో చెప్పానని, చేవెళ్ల సభలో చెప్పినట్లే బీఆర్ఎస్‌కు గుండు సున్నా సీట్లు వచ్చాయని తెలిపారు. అన్ని ఎన్నికల్లోనూ తాను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారన్న ఆయన, అన్ని ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశామని అన్నారు. కౌరవ వంశాన్ని (కల్వకుంట్ల కుటుంబం) తెలంగాణ గడ్డ మీద నుంచి తొలగిస్తామని, కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా అణగ దొక్కేవరకు విశ్రాంతి తీసుకోనని స్పష్టం చేశారు.

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీ లిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు. 2029 మే, జూన్‌లో జరుగుతాయి. అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, ఎంపీ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం.



117 సీట్లు గెలుస్తామని భద్రాచలం రాముడి మీద ఆన. - రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి

కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు : నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని, నేడు వరి వస్తే కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారని, కేసీఆర్ ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకో కాకిలా మాడిపోతావని ఎద్దేవా చేశారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ రైట్ అని వెల్లడించారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని, కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయని, వారి కుటుంబంలో ఒకరిని చూస్తే ఒకరికి నచ్చదని విమర్శించారు.

భద్రాచలం రాముడు మునగాలా? : మేడిగడ్డలో నీళ్లు నింపాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, ఒకవేళ మేడిగడ్డలో నీళ్లు నింపితే భద్రాచలం మునుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. రాజకీయాల కోసం భద్రాచలం రాముడు మునగాలా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు బీజేపీ నేతలతో రాత్రి మంతనాలు చేస్తున్నారని ఆరోపించిన సీఎం, బీజేపీతో మంతనాలు చేయట్లేదని హరీశ్‌రావు ప్రమాణం చేస్తారా? అని సవాల్ విసిరారు. తాటిచెట్టంత పెరిగిన ఆయనకు బుర్రలో గుజ్జు లేదని ఎద్దేవా చేశారు.

## నేడు మహేంద్రగిరి జల ప్రవేశం

**మొదటి పేజీ తరువాయి...**

మహేంద్రగిరి, భారతదేశపు అగ్రశ్రేణి స్టెల్త్ ఫ్రిగేట్‌ల సరికొత్త పరిణామానికి ప్రతీకగా నిలుస్తుంది. అధునాతన స్టెల్త్ లక్షణాలు, మెరుగైన మనుగడ సామర్థ్యం, తగ్గిన రాడార్ సిగ్నేచర్ మరియు అధిక స్థాయి ఆటోమేషన్‌ను కలిగి ఉన్న ఈ యుద్ధనౌక, నౌకాదళ యుద్ధంలోని అన్ని కోణాలలో పూర్తి స్థాయి సముద్ర కార్యకలాపాలను చేపట్టేందుకు రూపొందించారు. 75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఈ నౌక, భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలుస్తూ, భారత నౌకా నిర్మాణ రంగం పెరుగుతున్న సామర్థ్యాన్ని చాటిచెబుతోంది. ఈ నౌక నిర్మాణంలో సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు, తద్వారా దేశ రక్షణ పారిశ్రామిక పునాదిని బలోపేతం చేయడం మరియు గణనీయమైన ఉపాధిని కల్పించడం. మహేంద్రగిరి నౌక, స్వదేశీ మరియు అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లు, మరియు ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలతో కూడిన ఒక అధునాతన సముదాయాన్ని కలిగి ఉంది. ఇది గగనతల, ఉపరితల, మరియు జలాంతర్గామి వ్యతిరేక కార్యకలాపాలను సమర్థవంతంగా చేపట్టడానికి వీలు కల్పిస్తుంది. ఈ నౌక సముద్ర భద్రతా కార్యకలాపాలు, శోధన మరియు రక్షణ మిషన్లు, మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం, హిందూ మహాసముద్ర ప్రాంతం మరియు దాని వెలుపల సుదీర్ఘకాలం పాటు మోహరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. తూర్పు కనుమలలోని గంభీరమైన మహేంద్రగిరి పర్వత శ్రేణి పేరు మీదుగా ఈ నౌకకు ఆ పేరు పెట్టారు. ఇది బలం, స్థితిస్థాపకత మరియు అచంచలమైన సంకల్పానికి ప్రతీక. ఈ పేరును పొందిన మొట్టమొదటి భారత నావికాదళ యుద్ధనౌకగా, మహేంద్రగిరి కార్యాచరణ నైపుణ్యం మరియు జాతీయ సేవ పట్ల భారత నావికాదళం నిబద్ధతను ప్రతిబింబించే వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతోంది. ఈ నౌక 'మిషన్ ఫ్రైమ్డ్' యుద్ధ వేదికగా నౌకాదళంలో చేరడానికి పూర్తిగా సిద్ధంగా ఉంది. మహేంద్రగిరి చేరిక భారత నౌకాదళం పోరాట సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది మరియు అగ్రగామి స్వదేశీ యుద్ధనౌకల నిర్మాణ దేశంగా భారతదేశం ఆవిర్భవించడాన్ని నొక్కి చెబుతుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ప్రాధాన్య భద్రతా భాగస్వామిగా మరియు సురక్షితమైన, స్థిరమైన, సుసంపన్నమైన ఇండో-పసిఫిక్‌కు కీలక సహకారిగా భారతదేశం తన పాత్రను పెంపొందించుకుంటూ ఉండగా, మహేంద్రగిరి దేశ సముద్ర ప్రయోజనాలను వృత్తి నైపుణ్యం, సంకల్పం మరియు నిశ్చయంతో కాపాడటానికి సిద్ధంగా ఉంది. 'మహోన్నత-గంభీర-సాటిలేని' అనే తన నినాదంతో, మహేంద్రగిరి దేశానికి విశిష్టంగా సేవ చేయడానికి మరియు భారత నావికాదళం ఘనమైన చరిత్రలో మరో గర్వించదగిన అధ్యాయాన్ని జోడించడానికి సిద్ధంగా ఉంది.

## అయోధ్య అక్రమాలపై 31న విచారణ

**మొదటి పేజీ తరువాయి...**

చేసిన పిటిషన్‌లో.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తు జరపాలని, ట్రస్ట్ ఆర్థిక లావాదేవీలపై సమగ్ర ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆధారాలు కనుమరుగు కాకుండా ఉండేందుకు డిజిటల్ లెడ్జర్లు, యూపీఐ లావాదేవీల రికార్డులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లతో పాటు అన్ని భౌతిక పత్రాలను భద్రపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపాదిత ఓవర్‌సైట్ కమిటీ (ఉన్నత స్థాయి కమిటీ) ముందస్తు అనుమతి లేకుండా ట్రస్ట్ ఎలాంటి పెద్ద పెట్టుబడులు పెట్టకుండా, ఒప్పందాలు చేసుకోకుండా నిలువరించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. పారదర్శకత కోసం ట్రస్ట్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికలను, విరాళాల వివరాలను ఉంచాలని కోరారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నగదు, బ్యాంక్ బదిలీలు, డిజిటల్ చెల్లింపులు, విదేశీ విరాళాలు, బంగారం, వెండి రూపంలో వచ్చిన కానుకల పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

**అసలు వివాదం ఇదీ..**

ఈ ఏడాది జూన్ మొదటి వారంలో అయోధ్య రామాలయం విరాళాల లెక్కింపులో అక్రమాలు జరిగినట్లు వెలుగు చూడటంతో ఈ వివాదం మొదలైంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును విడిగా విచారిస్తోంది. దుర్వినియోగం చేసిన సొమ్మును నిందితులు షేర్ మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టడమే కాకుండా, వడ్డీలకు తిప్పినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసు వర్గాలు తెలిపాయి. కొంత సొమ్మును నిందితులు తమ బంధువులు, సన్నిహితుల బ్యాంక్ ఖాతాలకు మళ్లించినట్లు గుర్తించారు. రామమందిర విరాళాల లెక్కింపు గదిలో తీవ్రమైన భద్రతా లోపాలు ఉన్నట్లు సిట్ విచారణలో తేలింది. లెక్కింపు సిబ్బంది డబ్బు కట్టలను తమ బట్టలు, జేబులు, షూస్‌లలో దాచుకుని తీసుకెళ్లారని, ఇది ఏదో ఒకరోజు జరిగింది కాదని, చాలా కాలంగా పద్ధతి ప్రకారం సాగుతున్నట్లు సీసీటీవీ దృశ్యాల ద్వారా స్పష్టమైంది. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 మధ్య కాలానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, సిబ్బంది నగదు కట్టలను దాస్తున్న సుమారు 70 అనుమానాస్పద ఘటనలు వెలుగుచూశాయి. లెక్కింపు హాల్ లోపలికి వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు సిబ్బందిని తనిఖీ చేసే పటిష్టమైన భద్రతా నిబంధనలు లేకపోవడం వల్లే ఈ దొంగతనం జరిగిందని సిట్ నివేదిక స్పష్టం చేసింది. నిందితులు నకిలీ రసీదులను సృష్టించి భక్తుల నుంచి విరాళాలు వసూలు చేసినట్లు జూలై 8 నాటి పోలీసు విచారణలో తేలింది.

**అరెస్టులు.. రాజీనామాలు**

ఈ విరాళాల చోరీ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురు సభ్యుల సిట్ సమర్పించిన ప్రాథమిక నివేదిక ప్రకారం అవినాష్ శుక్లా ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. సుమారు 40 రోజుల పాటు సాగిన ఈ వ్యవహారంలో అతనికి సంబంధం ఉన్నట్లు ఆధారాలు లభించాయి. ఈ వివాదం నేపథ్యంలో, రామజన్మభూమి ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేశారు. ట్రస్ట్ సమావేశంలో వారి రాజీనామాలను ఆమోదించారు. "రాజీనామా చేయడంపై చంపత్ రాయ్‌కు ఎలాంటి అసంతృప్తి లేదు, ఆయన ఆరోగ్యంగానే ఉన్నారు" అని ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరి పేర్కొన్నారు. మరోవైపు, నిందితులైన అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, కరుణేష్ పాండేల బంధువులకు చెందిన 30 బ్యాంక్ ఖాతాలను పోలీసులు స్తంభింపజేశారు. కోర్టు అనుమతితో ఈ ముగ్గురు నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరి ఇళ్లలో జరిపిన సోదాల్లో భారీగా నగదు కట్టలు, బంగారు ఆభరణాలు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ట్రస్ట్‌కు మద్దతుగా సీఎం యోగి**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విరాళాల లెక్కింపు వ్యవహారంలో ట్రస్ట్‌కు మద్దతుగా నిలిచారు. విరాళాల లెక్కింపులో సుమారు 150 మంది పాల్గొంటుండగా, సిట్ దర్యాప్తులో కేవలం ఎనిమిది మందిపైనే ఆధారాలు లభించాయని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలో రూ. 950 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "విరాళాల లెక్కింపులో దొంగతనం జరుగుతున్నట్లు ట్రస్ట్ స్వయంగా ప్రభుత్వానికి సమాచారం ఇచ్చి, ఉన్నత స్థాయి సిట్ దర్యాప్తును కోరింది.

## ఆశలన్నీ కర్ణాటక జలాశయాలపైనే

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10 (ప్రభాత ఉదయం)**

నైరుతి రుతుపవనాలు ప్రవేశించి నెల రోజులు పైగా అయిన, కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు ఇంకా వెలవెలబోతూనే ఉన్నాయి. ఎల్ నినో ప్రభావంతో వరుణుడు కరుణించకపోవడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, కర్నూలు, గుంటూరు జిల్లాల రైతులు ఆకాశం వైపు దీనంగా చూసే పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం తెలంగాణలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రవహించే కృష్ణమ్మకు వరద నీరు రాకపోవడంతో అన్నదాతలు అయోమయంలో పడారు. ఖరీఫ్ సీజన్ దాటి నలభై రోజులు కావొస్తుంది. వర్షాల కోసం రైతాంగం ఎదురుచూస్తోంది. ఒకవేళ వరుణుడు ముఖం చాటేస్తే, రాబోయే రోజుల్లో కృష్ణా జలాల పంపిణీ కోసం రాష్ట్రాల మధ్య మళ్లీ పాత నీటి పంచాయితీలు, రాజకీయ వివాదాలు రగులుకునే ప్రమాదం ఉంది. ఇప్పుడు వరుణుడి కరుణ కోసం కేవలం రైతులు మాత్రమే కాదు, ప్రభుత్వాలు కూడా ప్రాధేయపడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులు నీటి ఎద్దడికి దారితీసే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ తరుణంలో కృష్ణా బేసిన్‌లోని ఏపీ, తెలంగాణ రైతుల కళ్లు ఇప్పుడు కర్ణాటక వైపు చూస్తున్నాయి. మహారాష్ట్ర, పూణే లో గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలే ఖరీఫ్ సీజన్‌కు ప్రాణం పోస్తాయని తెలంగాణ రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలో గల ఆల్మట్టి డ్యాంకు వరదనీరు వచ్చి చేరుతోంది. ఆల్మట్టి డ్యాం నుంచి నారాణపూర్ డ్యాంకు అక్కడి నుంచి జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలాలు చేరే అవకాశం ఉందని రైతులు ఎదురుచూస్తున్నారు.

**తెలుగు రాష్ట్రాలకు జలకళ రావాలంటే?**

తెలుగు రాష్ట్రాల సాగునీటి భవితవ్యం మొత్తం ఆల్మట్టి డ్యామ్ గేట్ల చేతిలోనే ఉంటుంది. మహారాష్ట్రలోని మహాబలేశ్వర్, కర్ణాటక ఉత్తర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తేనే కృష్ణా నదికి వరద పోటెత్తుతుంది. ఆ వరద ముందుగా చేరేది ఆల్మట్టికే. ఆల్మట్టి పూర్తి స్థాయి నీటిమట్టం 519 మీటర్లు దాటితేనే, దిగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తారు. అక్కడి నుంచి గేట్లు ఎత్తితేనే తెలంగాణలోని జూరాలకు, ఆ తర్వాత ఏపీలోని శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు కృష్ణా జలాలు పరుగులు తీస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే, కర్ణాటకలో కురిసే ప్రతి చుక్కా.. ఆంధ్రా, తెలంగాణ రైతుల కన్నీటిని తుడిచే సంజీవని లాంటిది.

**ఆల్మట్టికి పోటెత్తిన వరద**

మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణ నదికి వరద పోటెత్తింది. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొని ఉండడంతో జలాశయానికి ఆలస్యంగా వరద ప్రారంభమైంది. ఆల్మట్టి జలాశయం గరిష్ట నిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, గతేడాది సరిగ్గా ఇదే సమయానికే నిల్వలు 92.17 టీఎంసీలకు చేరడంతో, గేట్లు ఎత్తి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువన విడుదల చేశారు. కర్ణాటక లోని ఆల్మట్టి జలాశయానికి లక్ష 30 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. దీని పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 123 టీఎంసీ లు. ప్రస్తుతం ఆల్మట్టిలో 44.69 టీఎంసీ ల నీరు ఉంది.కృష్ణా ప్రధాన పాయపై ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండాలంటే 120 టీఎంసీలకు పైగా వరద రావాలి.

**గతేడాదితో పోలిస్తే ఆలస్యం:**

గతేడాది సరిగ్గా ఇదే సమయానికి ఆల్మట్టిలో 92.17 టీఎంసీల నీరు ఉండటంతో అధికారులు గేట్లు ఎత్తి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. కానీ ఈసారి రుతుపవనాల ఆలస్యం వల్ల ప్రక్రియ కాస్త ఆలస్యమైంది. ఒకవేళ వరుణుడు ముఖం చాటేస్తే రాబోయే రోజుల్లో నీటి పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య మళ్లీ పాత వివాదాలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు భావించారు. అయితే ప్రస్తుతం జూలై, ఆగస్టు నెలలపై ఉన్న ఆశలు ఎగువ వర్షాలతో నిజమయ్యేలా కనిపిస్తుండటంతో అటు రైతులు, ఇటు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఊపిరి పీల్చుకుంటున్నాయి.



## వర్షాభావ పరిస్థితుల్లో పత్తి సంరక్షణపై రైతులకు అధికారుల అవగాహన

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10( ప్రభాత ఉదయం)**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పత్తి పంటలో నీటి ఒత్తిడిని అధిగమించేందుకు రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్, ఏఈఓ కిరణ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కుచినెర్ల గ్రామంలో పత్తి పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వర్షాలు లేని సమయంలో నేలలో తేమను సంరక్షించుకోవడానికి సకాలంలో కలుపు నివారణ, అంతరకృషి చేపట్టాలని, అవసరమైన పోషకాలను శాస్త్రీయంగా అందించాలని కోరారు. ఒకవేళ వర్షాభావం ఇలాగే కొనసాగితే, నష్టాలు తగ్గించుకోవడానికి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ రూపొందించిన కంటింజెన్సీ పంట ప్రణాళికను అనుసరిస్తూ, అధికారుల సలహాల మేరకు సాగు చేపట్టాలని కోరారు.

## విద్య నేర్పిన పాఠశాలకు శాశ్వత గుర్తుగా... పూర్వ విద్యార్థి అద్భుత ఔదార్యం!

**పాఠశాల అభివృద్ధికై రూ. 5 లక్షల విరాళం అందజేసిన ప్రముఖ సీఏ సంగాల మహేశ్వర్ రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(ప్రభాత ఉదయం)**



తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల పట్ల ఉన్న ప్రేమ, కృతజ్ఞతలకు గుర్తుగా గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సంగాల మహేశ్వర్ రెడ్డి రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ చెక్కును పాఠశాల యాజమాన్యానికి అందజేయనున్నారు.

**ప్రభుత్వ విద్యార్థి నుండి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ వరకు:**

గద్వాల మండలం సంగాల గ్రామానికి చెందిన పెద్ద హనుమంతురెడ్డి, నారాయణమ్మల నాలుగవ కుమారుడైన మహేశ్వర్ రెడ్డి తన ప్రాథమిక విద్యను (1 నుండి 7వ తరగతి) సంగాల గ్రామంలో పూర్తి చేశారు. ఆ తర్వాత 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు గద్వాల బాలుర ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ , డిగ్రీని మహారాణి ఆది లక్ష్మీదేవి ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశారు. తన విద్యాభ్యాసం మొత్తాన్ని ప్రభుత్వ సంస్థల్లోనే పూర్తి చేసి, ఈ రోజు సమాజంలో ఉన్నతమైన చార్టెడ్ అకౌంటెంట్ స్థాయిలో స్థిరపడటం నిజంగా గర్వకారణం, ఎందరికో స్ఫూర్తిదాయకం.

**గురువులకు, సోదరులకు కృతజ్ఞతలు:**

తాను ఈ స్థాయికి రావడానికి ముఖ్య కారణం, తన వృత్తిపరమైన గురువు మరియు దైవ సమానులైన హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన శ్రీ బొంత నరసింగరావు మహేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలతో గుర్తుచేసుకున్నారు. అలాగే తన ఎదుగుదలలో తోడుగా నిలిచిన తన సోదరులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిన గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలకు మరియు తనను తీర్చిదిద్దిన గురువులు బి.ఎస్. రవి(రిటైర్డ్ జిహెచ్ఎం) , రామన్ గౌడ్ (తెలుగు పండిట్), రవికుమార్(రిటైర్డ్ జిహెచ్ఎం) , కామర్స్ రమేష్ సార్‌లకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**"సమాజానికి స్ఫూర్తిదాయకం:"**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా మహేశ్వర్ రెడ్డి చేసిన ఈ ఆర్థిక సహాయం విద్యా రంగం పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోంది. ఇటువంటి సేవాభావం సమాజంలో మరికొంతమందికి స్ఫూర్తినిస్తుందని స్థానికులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయాధికారి గారూ.. నా ఆదేశాలు పాటించండి

**మొదటి పేజీ తరువాయి...**

స్వయంగా వాదనలు వినిపించడానికి వచ్చిన సదరు పిటిషనర్, ప్రారంభం నుంచే తీవ్ర దూకుడు ధోరణి ప్రదర్శించాడు. న్యాయమూర్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "న్యాయాధికారి గారూ, లక్నో ఏసీపీపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మిమ్మల్ని ఆదేశిస్తున్నాను" అంటూ అసాధారణ వ్యాఖ్యలు చేశాడు. కోర్టు గదిలో ఒక పిటిషనర్ ఇలాంటి పదజాలం వాడటంతో జస్టిస్ విశ్వనాథన్ తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు. "మీరు మమ్మల్నే ఆజ్ఞాపిస్తున్నారా?" అని సదరు వ్యక్తిని ప్రశ్నించారు. దానికి ఆ వ్యక్తి ఏమాత్రం తగ్గకుండా.. "నా వైపు నుంచి ఇంతే.. ప్రతిదీ రికార్డులో ఉంది" అని సమాధానమిచ్చాడు. లీగల్ వెబ్‌సైట్ 'లైవ్ లా' కథనం ప్రకారం.. న్యాయమూర్తి ప్రశ్నించిన కొద్దిసేపటికే సదరు పిటిషనర్ ఒక్కసారిగా సహనం కోల్పోయాడు. తన చేతిలో ఉన్న కేసు పత్రాలను చింపి, కోర్టు గదిలో గాలిలోకి, ధర్మాసనం వైపు విసిరేశాడు. అంతటితో ఆగకుండా దేశ ప్రధాన న్యాయమూర్తిని , ధర్మాసనాన్ని ఉద్దేశించి తీవ్రమైన దుర్భాషలాడుతూ.. బూతులు తిడుతూ రచ్చ చేశాడు. దీంతో కోర్టు హాల్‌లోని న్యాయవాదులు, సిబ్బంది అంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కోర్టు గదిలో ఉద్రిక్తత పెరగడంతో అక్కడే ఉన్న సుప్రీంకోర్టు భద్రతా సిబ్బంది వెంటనే అలర్ట్ అయ్యారు. సదరు పిటిషనర్‌ను బలాత్కారంగా పట్టుకుని, కోర్టు గదిలో నుంచి బయటకు ఈడ్చుకెళ్లారు. ఆ తర్వాత కోర్టులో శాంతిభద్రతలను పునరుద్ధరించారు. ఈ హైడ్రామా అంతా జరుగుతున్నంత సేపు ధర్మాసనం ఎంతో సంయమనం పాటించింది. ఆ వ్యక్తి ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైనప్పటికీ, న్యాయమూర్తులు ప్రశాంతంగానే ఉన్నారు. సదరు వివాదాస్పద పిటిషనర్ వివరాలు, అలాగే కోర్టు ధిక్కరణ కింద అతడిపై తీసుకోబోయే తదుపరి చట్టపరమైన చర్యల గురించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్..

**ఖమ్మం, జులై 10 (ప్రభాత ఉదయం)**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో మె మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి మెగా రైతు మేళాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్ కార్యకలాపాల బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు.

# భారత దేశ వ్యవసాయ రంగాభివృద్ధికి విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్తల అనుభవాలను తీసుకుంటాం







సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ యశ్ పాల్ సింగ్

### ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యశ్ పాల్ సింగ్

**బుద్వేల్ , జూలై 10 (ప్రభాత ఉదయం) :**

భారత దేశ వ్యవసాయ రంగాభివృద్ధికి నిపుణులైన విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు అవసరం అని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (వ్యవసాయ విధ్య) డాక్టర్ యశ్ పాల్ సింగ్ అన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎంపికై మూడు నెలల పాటు రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో నిర్వహించే పౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీసెస్ (ఫోకార్స్) శిక్షణ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి శుక్రవారం ఓ సమావేశం నిర్వహించారు. 1985 నుంచి 1995 మధ్య కాలంలో నార్మ్ లో శిక్షణ పొంది దేశంలో వివిధ హోదాలలో వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉన్నత పదవులలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన 46 మంది విశ్రాం త శాస్త్రవేత్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ అనుభవాలను తెలియాచేసారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ యశ్ పాల్ సింగ్ మాట్లాడుతూ, 1976 లో ఏర్పాటైన నార్మ్ ఈ సంవత్సరం స్వర్ణోత్సవ సంవత్సరాన్ని జరుపుకుం టుందన్నారు. ఈ సందర్భంగా ఫోకార్స్ శిక్షణ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి, మారుతున్న పరిస్థితులకనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపకల్పన, శిక్షణ కాల వ్యవధి ని మెరుగు పరచడం కోసం కావాల్సిన సూచనలు, సలహాలు విశ్రాంత శాస్త్రవేత్తలతో తీసుకుంటామన్నారు. భారత దేశంలో ఎవరు వ్యవసాయ శాస్త్రవేత్తగా నియమితులైనా, రాజేంద్రనగర్ లోని నార్మ్ లో నిర్వహించే ఫోకార్స్ శిక్షణ చేయాల్సిందేనని గుర్తు చేశారు. ఐసీఏఆర్ లో 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఉద్యోగం చేసిన వారికి ఎన్నో ఆలోచనలు ఉంటాయని, వాటన్నింటిని తీసుకుని రాబోయే రోజులలో ఫోకార్స్ శిక్షణ ను మరింత బలోపేతం చేసి భారతదేశ వ్యవసాయ రం గాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కృషి చేయడం జరుగుతుందన్నారు. నార్మ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేయడంలో నార్మ్ ముందుండి పనిచేస్తుందన్నారు. ఫోకార్స్ శిక్షణ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, డాక్టర్ గణేశ్ కుమార్, నార్మ్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ తహసిల్దార్, ఏ ఈ ఆర్ ఓ బొమ్మ రాములు కు వినతి పత్రం అందచేస్తున్న టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్

## కార్మికులు ఇళ్ల వద్ద ఉన్న సమయాలలో ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలి

### టీడీపీ నేత ఉస్కెమూరి విజయ్ కుమార్

**బుద్వేల్, జూలై 10 (ప్రభాత ఉదయం)**

కాటేదాన్, మైలార్దేవుపల్లి డివిజన్ లలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్) ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయలేదని, ఇప్పటికైన బీఎల లు ఇంటింటికి వెళ్లి ఫారాలను పంపిణీ చేసేలా చూడాలని టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్ కోరారు. ఇదే విషయాన్ని శుక్రవారం ఆయన రాజేంద్రనగర్ తహసీల్దార్, ఏఈఆర్ఎ గా ఉన్న బొమ్మ రాములు ను కలసి వినతి పత్రం అందజేశారు. కాటేదాన్ పారిశ్రామిక వాడ పరిసర ప్రాంతాలలో కార్మికులందరు పనులకు వెళతారన్నారు. ఉదయం 8 గంటల కు పనులకు వెళ్లి రాత్రి 8 గంటలకు ఇంటికి వస్తారని, అలాంటి వారికి ఎవరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదన్నారు. ఇప్పటికైన బీఎ లు ఇం టింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను ఇచ్చే ఏర్పాట్లు చేస్తే మంచిదన్నారు. కార్మికులు ఇళ్ల వద్ద ఉన్న సమయంలో ఫారాలను అందజేస్తే బాగుంటుందని ఉస్కెమూరి విజయ్ కుమార్ కోరారు.

## ఈ నెల 24 లోగా ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాలి

### రాజేంద్రనగర్ ఈఆర్ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్ , జూలై 10 (ప్రభాత ఉదయం) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గం ఓటర్లందరు ఈ నెల 24వ తేదీ లోగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ ఓ) లు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి బీఎల్ ఓ లకు పాస్ పోర్ట్ సైజు ఫోటో పెట్టి ఇవ్వాలని, అలా ఇచ్చిన వారి పేర్లు మాత్రమే జూలై 31న విడుదల చేసే ఓటరు జాబితా డ్రాఫ్ట్ లో ఉంటాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, శుక్రవారం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్వహించిన సమీక్షా సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎన్యుమరేషన్ ఫారాలను (ఈఎఫ్) డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. జూలై 24 లోగా ఓటర్లనుంచి వచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలన్నింటిని అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని మెల్లిగా పూర్తి చేసి ఇస్తామంటే ఓటరు పేరు త్వరలో వచ్చే డ్రాఫ్ట్ లో ఉండదన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఒక ఈఆర్ఓ, ఏడుగురు ఏఈఆర్ లు, 55 మంది వరకు సూపర్వైజర్లు, 547 మంది బీఎల్ఓ లు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి తీసుకునే పనిలో ఉన్నారన్నారు. రాజకీయ పార్టీల నుంచి నియమితులైన బీఎల్ఏ లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, య వజన సంఘాలు ఓటర్లను చైతన్యం చేసి సకాలంలో ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసే విదంగా చూడాలన్నారు. ఇప్పుడు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఇవ్వకపోతే ఆగస్టు లో అన్ని ధృవీకరణ పత్రాలు పెట్టి ఫారం 6 సమర్పించాల్సి ఉ ంటుందని, అలా చేసిన వారి పేరు అక్టోబరు లో వచ్చే తుది ఓటరు జాబితా లో పొందుపరచడం జరుగుతుందన్నారు. అలా కాకుండ ఈ నెల 24లోగా ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తే బాగుంటుందని తెలిపారు. ఇతర సమాచారం కోసం... క్రింద ఇచ్చిన ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

**ఏఈఆర్ ఓ ల పేర్లు, ఫోన్ నెంబర్లు :**

ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఆర్ఓ (గండిపేట్ తహసీల్దార్) - 7995086358
జి లక్ష్మారెడ్డి, ఏఈఆర్ఓ ( డిప్యూటీ కమిషనర్, నార్సింగి) - 9121529597
బి సురేందర్ రెడ్డి, ఏఈఆర్ ఓ ( డిప్యూటీ కమిషనర్, రాజేంద్రనగర్) - 8712499 189
బొమ్మ రాములు, ఏఈఆర్ఓ ( తహసీల్దార్, రాజేంద్రనగర్) - 9849904231
మల్లయ్య, ఏఈఆర్ఓ ( డిప్యూటీ కమిషనర్, అత్తాపూర్) - 6309529286
సుమన్ రావు, ఏఈఆర్ఓ ( డిప్యూటీ కమిషనర్, శంషాబాద్) - 7337336191
అమర్ లింగం గౌడ్, ఏఈఆర్ఓ (తహసీల్దార్, శంషాబాద్) - 9849904287

## వరిలో తెల్ల సూది దోమ, కాటుక తెగుళ్లను అరికట్టడానికి పరిశోధనలు

**బుద్వేల్, జూలై 10 (ప్రభాత ఉదయం)**

తెల్ల సూది దోమ(వైట్ బ్యాక్డ్ ప్లాంథాపర్), కాటుక తెగులు (ఫాల్స్ స్మట్) వల్ల వరి ఉత్పాధక కు ముప్పు వాటిల్లుతుందని, దాన్ని అధిగమించడానికి కావాల్సిన పరిశోధనలు అవసరం అని రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) డైరెక్టర్ డాక్టర్ ఎం ఎస్ ప్రసాద్ అన్నారు. భారత దేశంలో వరి అత్యంత ముఖ్యమైన అహార పంట అని, దాదాపు 50 మిలియన్ హెక్టార్లలో సాగుచేయబడుతున్న వరి కి ఎలాంటి నష్టాలు రాకుండ చూసుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. ఐఐఆర్ఆర్, అగ్రి బయోటెక్ ఫౌండేషన్ లు బియ్యంలో వైట్ బ్యాక్డ్ ప్లాంథాపర్, ఫాల్స్ స్మట్ నిరోధకత కోసం స్థానిక రకాలు, జన్యురూపాల మాలిక్యులర్ ప్రొఫైలింగ్ అనే కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో కూడిన ప్రాజెక్టు ను శుక్రవారం రాజేంద్రనగర్ లో ప్రారంభించారు. మూడెళ్ల పాటు కొనసాగే ఈ ప్రాజెక్టుకు రూ. 1.42 కోట్లు ఖర్చు చేయనున్నారని తెలి పారు. దీర్ఘ కాలిక నిరోధకత కలిగిన కొత్త వరి జెర్మ్ ప్లాజం , స్థానిక రకాలను గుర్తించడం ఈ ప్రాజెక్టు లక్ష్యమన్నారు. దీని ద్వారా వరి అభివృద్ధి కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న జన్యు వైవిధ్యాన్ని సంప్రదిం చవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వై.జి ప్రసాద్, డాక్టర్ జి రాధాక్రిష్ణన్, డాక్టర్ వి. చిన్నబాబు నాయక్, డాక్టర్ లద్ద లక్ష్మి, డాక్టర్ ఎ పి పద్మకుమారి, డాక్టర్ జి ఎస్ లహా తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు

### శివరాంపల్లి, మైలార్ దేవుపల్లి, గగన్ పహాడ్, షాపూర్ లలో సరఫరా లో అంతరాయం

**రాజేంద్రనగర్) శంషాబాద్, జూలై 10 (ప్రభాత ఉదయం)**



శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, శివరాంపల్లి, హసన్ నగర్ ఫీడర్ పరిధిలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డీసెంట్ కాలనీ, ఎన్టీఆర్ నగర్, ఇందిరా నగర్, హసన్ నగర్, శివరాంపల్లి, ప్రశాంత్ కాలనీ, రెడ్డి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మైలార్ దేవుపల్లి లో...

మైలార్ దేవుపల్లి విద్యుత్తు సెక్షన్ పరిధిలో శనివారం బండ్లగూడ విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుభాని కాలనీ, వినాయక నగర్, అయేషా కాలనీ, ఆశామాబాద్, దస్తగిరి నగర్, టవర్ గల్లి, తమిళ్ బస్తి, అబ్దుల్లా కాలనీ, పటేల్ నగర్, హరిజన బస్తీ, అలీ నగర్, అహ్మద్నగర్, ప్యాలెస్ వ్యూ కాలనీ, కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ బుల్ షాన్ కాలనీ, బండ్లగూడ విలేజ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

షాపూర్ లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. శనివారం వర్ధమాన్ కాలేజ్ ఫీడర్, కాచారం ఫీడర్ పరిధిలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాచారం, వర్ధమాన్ కాలేజ్, వర్ధమాన్ కాలేజ్ హాస్టల్, రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నానాజీ పూర్ ఏజీఎల్ ఫీడర్ పరిధిలో గల గ్రామాలైన నానాజీ పూర్ గ్రామం, రాయన్న గూడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.

గగన్‌పహాడ్ సెక్షన్ లో...

గగన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం విద్యుత్ తీగల అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం కారణంగా సరఫరా లో శనివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోఉ దయం 10:00 గంటల నుండి 12:30 గంటల వరకు శాతం రాయి విద్యుత్తు ఫీడర్ గల ప్రాంతాలైన

సతమ్రాయ్ గ్రామం, బలహీన వర్గాల కాలనీ, పిసల్ బండ, మధ్యాహ్నం 2:30 గంటల నుండి. సాయంత్రం 5 గంటల వరకు ఆరంఘర్ లోని ఆర్ ఇ సి ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బడ్వెల్ రైల్వే స్టేషన్, పరివార్ ధాబా, ప్రెస్టీజ్, డైమండ్ కాంట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.




బంద్‌లో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు, విద్యార్థులు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

**బుద్వేల్, జూలై 10 (ప్రభాత ఉదయం):**

రాష్ట్ర ప్రభుత్వం విధ్యారంగాన్ని నీరుగార్చే విదంగా వ్యవహరిం చడాన్ని నిరసిస్తు శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహిం చారు. రాజేంద్రనగర్ మండలం లో చాలా వరకు పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి సంజయ్, అధ్యక్షులు జాజాల తనిష్క్ కుమార్ లు మాట్లాడుతూ, పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులతో పాటు ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని మహిళా సంఘాలకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు కౌశిక్, నాగని అబినవ్, విష్ణు, సుమంత్, రేవన్, వినయ్, ఎరన్, పాల్, రాఘవ, వంశీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## ఉప్పర్‌పల్లి శ్రీ సాయిబాబా మందిరం తృతీయ వార్షికోత్సవాలు

**బుద్వేల్, జూలై 10 (ప్రభాత ఉదయం)**

ఉప్పర్పల్లి లోని శ్రీ సాయిబాబా దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా జరిగాయి. శ్రీ వీరాంజనేయ భక్త సమాజం, ఆలయ ధర్మకర్త సామ ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. శ్రీ షిరిడీ సాయిబాబా ను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తి మార్గం మనిషి ని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు. సాయిబాబా మందిరంలో శ్రీ గణపతి స్వామి, శ్రీ సాయినాథ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి వార్లను దర్శించుకోవడం సంతోషంగా ఉం దన్నారు. ఈ సందర్భంగా ఉప్పర్ పల్లి కి చెందిన శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యులు దగ్గరుండి పూజా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు

## దృష్టి మళ్లించి బస్సుల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలోని ఓ సభ్యుడు అరెస్ట్

**బుద్వేల్, జూలై 10 (ప్రభాత ఉదయం)**



స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

ప్రయాణికుల దృష్టి మళ్లించి బస్సుల్లో బంగారు గొలుసు దొం గతనాలకు పాల్పడుతున్న ముఠా లోని ఒకరిని అత్తాపూర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అతని నుంచి నాలుగు తులాల బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ పర్యవేక్షణ లో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు వెల్లడించారు. 2025 అక్టోబరు 16వ తేదీన బండ్లగూడ జాగీర్ కు చెందిన వ్యాపారి గాజుల సతీష్ కుమార్ అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 143 వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కి ఆరాంఘర్ చౌరస్తా కు వెళుతున్నాడు. ఆరాంఘర్ చౌరస్తా లో సతీష్ కుమార్ మెడ లోని బంగారు గొలుసు పోయింది. ఆయన అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు ను నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు సీసీ పుటేజీ తో పాటు విశ్వసనీయ సమాచారం మేరకు దృ ష్టిని మళ్లించి బస్సుల్లో బంగారు గొలుసులు చోరీ చేస్తున్న నలుగురు సభ్యుల ముఠా ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారిలో మల్లెపల్లి అఫల్సాగర్ మాంగర్ బస్తీకి చెందిన బ్యాండ్ మాస్టర్ హథకడే విశాల్ (25) ప్రధాన నిందితుడని కనుగొన్నారు. అతన్ని అరెస్ట్ చేసిన పోలీసులు నాలుగు తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న రవి, జహాం గీర్, శ్యాంసుందర్లు పరారీ లో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ నలుగురు పాత నేరస్థులే అని పోలీసులు పేర్కొన్నారు.

**బస్సు దిగకుండ అడ్డుకుని గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా :**

ఆర్టీసీ బస్సులలోకి ఎక్కే హథకడే విశాల్ తో పాటు రవి, జహంగీర్, శ్యాంసుందర్ లు బంగారు గొలుసులు దరించి ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారు బస్సు ఎక్కడ దిగుతారో అని వేచి ఉంటారు. మెడలో బం గారు గొలుసు ఉన్న వ్యక్తి బస్సు దిగడానికి పుట్పాత్ పైకి రాగానే క్రింద ఇద్దరు దిగకుండ అడ్డుకునే విదంగా అడ్డంగా నిలబడతారు. గొలుసు ఉన్న వ్యక్తి మధ్యలోకి రాగానే వెనుకాల ఉన్న మరో ఇద్దరిలో ఒకరు గొలుసును లాగేస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోతారు. రద్దీగా ఉన్న బస్సుల్లో ఈ ముఠా ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతుంటారని అత్తాపూర్ పోలీసులు తెలిపారు. ప్రయాణికులు బస్సు లు దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# పదేళ్లు మీరు చేసిన అవినీతి చాలదన్నట్లు, ఇంకో మూడు నెలలు కావాలా..?: ఎమ్మెల్యే జిఎంఆర్





### 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారం

### సీడీసీ చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, జులై 10(ప్రభాత ఉదయం)**

పదేళ్లు మీరు చేసిన అవినీతి చాలదన్నట్లు, ఇంకో మూడు నెలలు కావాలా..? అని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ ఎద్దేవ చేశారు. శుక్రవారంకొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సీడీసీ చైర్మన్ గౌని చంద్రమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...గతంలో సీడీసీ చైర్మన్ గా పని చేస్తూ, దివంగతులు అయినా పెద్దలు గొల్ల బాబన్న ని గుర్తుకు చేస్తూ, వారి సేవలను కొనియాడారు. నూతనంగా సీడీసీ చైర్మన్ గా ప్రమాణ-స్వీకారం చేసిన చంద్రమోహన్ రెడ్డి చెరుకు రైతుల కష్ట, సుఖాలు తెలిసిన వ్యక్తి, కచ్చితంగా చంద్రమోహన్ రెడ్డి తను చేపట్టిన పదవికి వన్నె తెస్తారన్నారు.సీడీసీ యజమాన్యం సామాజిక బాధ్యతగా సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలి, ఉపాధి కల్పనలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ ప్రాంతంలో కృష్ణవేణి షుగర్స్ లిమిటెడ్ సి డి సి ని స్థాపించిందే కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్న సందర్భంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా, ఫ్యాక్టరీ ఏర్పాటుకు స్థానిక నాయకులు సహకారం అందించారు, కంపెనీ యాజమాన్యం సైతం స్థానికులకు పూర్తి సహకారం అందించాలన్నారు.పదవులన్నీ బాధ్యతతో కూడుకున్నవి, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి వరస క్రమంలో అవకాశాలు వస్తాయి, కష్టపడ్డ వారికి అవకాశాలు కల్పించే బాధ్యత నాదన్నారు.బిఆర్ఎస్ నాయకులు అధికారంలోకి రేపు వస్తాం, ఎల్లుండి వస్తాం అంటూ పగటి కలలు కంటున్నారు.బిఆర్ఎస్ పార్టీని మొన్న జరిగిన మున్సిపల్ ఎలక్షన్ లో ప్రజలు చిత్తుగా ఓడించి పది అడుగుల లోతున పాతిపెట్టిన, ఇంకా పగటి కలలు కంటున్నారు. 20 ఏళ్ల అయినా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు, సచ్చేది లేదన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ నాయకులు పాలమూరు రంగారెడ్డిని ఎందుకు పూర్తి చేయలేదని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రశ్నించారు.పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే శంకర సముద్రం ను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తీవ్రంగా విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి చిన్న చింతకుంట లో జూనియర్ కాలేజ్, దేవరకద్రలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయలేదు, కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి, దేవరకద్ర లో 100 పడకల ఆస్పత్రి నిర్మించలేదు, దేవరకద్రలో కోర్టు ఏర్పాటు చేయలేదు, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రాన్ని కనీసం మున్సిపాలిటీ చేయలేదన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కొత్తకోట గర్ల్స్ హైస్కూల్ లో బాత్రూంలు లేకున్నా, పాఠశాల భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న, ఉన్న అంతంత మాత్రం క్లాస్ రూమ్ లలో పెచ్చులుడుతున్న గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు.మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సి ఎస్ ఆర్ నిధులు తీసుకువచ్చి, గర్ల్స్ హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తున్నాం, వచ్చేనెల 15వ తేదీన ముఖ్యమంత్రి గారి సమక్షంలో గర్ల్స్ హైస్కూల్ ను ప్రారంభించుకోబోతున్నా మన్నారు.పేదల సొంతింటి కల నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు.రెండు లక్షల రుణమాఫీ చేసాం, దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నాం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్ ఐ ఆర్ పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలి, ఎస్ ఐ ఆర్ లో చురుగ్గా పాల్గొనాలన్నారుపదేళ్లు అధికారంలో ఉండి ఏమి చేయని హరీష్ రావు ఇప్పుడు మూడు నెలలు కావాలని అనడం సిగ్గుచేటు అన్నారు.దమ్ముంటే హరీష్ రావు, కేటీఆర్ లు కవిత వ్యాఖ్యలపై స్పందించాలన్నారు.హరీష్ రావు, కేటీఆర్ మీరు ఎన్ని వేషాలేసినా, యూట్యూబ్ ఛానల్ లు పెట్టుకుని ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదు, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో దేవరకద్ర నియోజకవర్గంలో గెలిచి, రెండో సారి దేవరకద్ర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తం.ఉమ్మడి జిల్లాలో 14 కు 14 సీట్లను కైవసం చేసుకుంటాం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండోసారి అధికారంలోకి వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు శివరాములు, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకోట చేనేత ఎన్నికల్లో గుబాళించిన గులాబీ

**కొత్త కోట, జూలై10 ( ప్రభాత ఉదయం)**

కొత్తకోట చేనేత సహకార సంఘం ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు ఘన విజయం సాధించారు.దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మద్దతుతో బరిలోకి దిగిన సాక నరసింహ ప్యానల్ పూర్తి ఆధిక్యతను ప్రదర్శించింది.తొమ్మిది డైరెక్టర్లకుగాను ఎనిమిది డైరెక్టర్ల స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది.చైర్మన్ గా ఎన్నికైన సాక నరసింహులును మరియు డైరెక్టర్లు దిడ్డి శేఖర్, జన్ను సత్యనారాయణ, రాములు, జన్ను లలిత, పడాకుల నరసింహ, సాక ఆంజనేయులు, సంబరి వెంకటస్వామిలను బిఆర్ఎస్ నేతలు సిడిసి మాజీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి,కొత్తకోట మాజీ సర్పంచ్ సాక బాల నారాయణ, మాజీ కౌన్సిలర్ మణ్యం యాదవ్ తదితరులు పూల మాలలు వేసి అభినందనలు తెలియజేశారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చైర్మన్ గా ఎన్నికైన సాక నరసింహులు అన్నారు.త్వరలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారిని కలిసి ఆశీర్వాదం తీసుకుంటామని సాక నరసింహులు చెప్పారు.

## ఘనంగా ఏవీఓపీపీఏ రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు..

**మణికొండ,జులై10(ప్రభాత ఉదయం)**

మణికొండలో ఏవీఓపీపీఏ(ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్)రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,ల జన్మదినం మణికొండలో గల వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ మాట్లాడుతూ..ప్రపంచంలో వచ్చే ఏ కష్టాన్నైనా ఏదో విధంగా జయించవచ్చు,కానీ వృద్ధాప్యాన్ని జయించడం అనేది చాలా కష్టమని అన్నారు.కావున తన పుట్టినరోజు సందర్భంగా తమకు తోచిన విధంగా భక్తిగా వృద్ధాశ్రమాలకు సాయం చేస్తూ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు జరుపుకోవడం జరిగిందన్నారు.మానవసేవయే మాధవసేవ లక్ష్యంతో పనిచేస్తున్న ఏవీఓపీపీఏ మణికొండలో ప్రతి కార్యక్రమాన్ని ఏదో రూపంలో నిజమైన లబ్ధిదారులకు చేరాలని లక్ష్యంతో పని చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కట్ట రవికుమార్,వీరబొమ్మ రమేష్,జిల్లా కోశాధికారి సాయిరాం,పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షులు దారం వేణుమాధవ్,మహిళా విభాగం కార్యదర్శి కోశాధికారి మహాలక్ష్మి,దేవి ప్రియ,పెద్దలు దారం మల్లయ్య,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.




## నంగునూరులో మెగా అయిల్ ఫామ్ ప్లాంటేషన్

### మొక్కలు నాటిన ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

**సిద్దిపేట, నంగునూర్, జులై 10(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో నంగునూరు మండలం మగ్గంపూర్ లో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు శేరి సురేందర్ రెడ్డి, వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల. పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గీత పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. అనంతరం రైతులతో మాట్లాడిన వారు, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. అలాగే పంట నిర్వహణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, మొక్కల సంరక్షణ వంటి అంశాలపై రైతులకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. ఆధునిక సాగు విధానాలను అనుసరిస్తే అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ ఎండి ఇమ్రాన్ ,పవన్, శ్రీకాంత్ రెడ్డి, బాపురాజు, చైతన్య, ప్రవళిక, మౌనిక, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీష్, వాసవి యాదమల్లు, బండారు ప్రసాద్ రెడ్డి,అచ్చిన మల్లయ్య, అల్లిబిల్లి నర్సింగరావు,ఎండి ఎస్ దాని, పాలారపు తిరుపతిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పరమేశ్వర్ రెడ్డి , ఆంజనేయులు, శంకరయ్య, రైతులు,తదితరులు పాల్గొన్నారు.





రాజేంద్రనగర్ బస్తీలో ఎన్యూమరేషన్ ఫారాలను నింపుతున్న డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి

## రాజేంద్రనగర్ వార్డులో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం

**బుద్వేల్ , జూలై 10 (ప్రభాత ఉదయం)**

ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజేంద్రనగర్ బస్తీలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్ ఫారాలను నింపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శుక్రవారం నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎల్ఎఫ్ గ్రూపుల్లోని మహిళలు, వారి కుటుంబ సభ్యులందరూ సర్ ఫారాలను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తారు. యూసీడీ--మెప్మా బృందాల ఫారాలను నింపే పనులలో పాల్గొంటారన్నారు. రాజేంద్రనగర్ వార్డులో డీపీఓ స్వాతి ఆధ్వర్యంలో యూసీడీ, మెప్మా సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మహిళలు, వారి కుటుంబ సభ్యులకు సర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి, వారి నివాసాల వద్దనే సర్ ఫారాలను పూర్తిగా నింపించి, అవసరమైన వివరాలను ధృవీకరించి, ఫారాలను సేకరించి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీఓ లక్ష్మణ్ , మెప్మా బృందం, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు, ఎస్ఎల్ఎఫ్ సభ్యులు , స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా పోలీసుల బదిలీలు.. 30 మంది ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం..

**హైదరాబాద్,జూలై10(ప్రభాత ఉదయం)**




హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు చేపట్టారు.30మంది ఇన్‌స్పెక్టర్లను వివిధ విభాగాలు,పోలీస్ స్టేషన్లకు బదిలీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల ప్రకారం...రాజేంద్రనగర్, అత్తాపూర్,మైలార్‌దేవ్‌పల్లి, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, సైఫాబాద్, మాదన్నపేట, గాంధీనగర్, చిక్కడపల్లి, బోరబండ, పంజాగుట్ట,,ఆదిబట్ల తదితర పోలీస్ స్టేషన్లలో ఎస్‌హెచ్‌వోలను మార్చారు.అలాగే ట్రాఫిక్ అడ్మిన్, సైబర్ క్రైమ్స్,సెక్రటేరియట్ సెక్యూరిటీ,ఉమెన్ సేఫ్టీ వింగ్,ఐటీ సెల్,స్పెషల్ బ్రాంచ్ వంటి విభాగాలకు పలువురు ఇన్‌స్పెక్టర్లను నియమించారు.బదిలీ అయినవారు తక్షణమే రిలీవ్ అయ్యి..కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**బదిలీల వివరాలు..!**

1. గాంధీనగర్ ఎస్‌హెచ్‌వోగా సీహెచ్ సురేశ్‌బాబు
2. ట్రాఫిక్ అడ్మిన్‌గా ఎన్.బోస్ కిరణ్
3. సీఎం నివాస భద్రత విభాగానికి ఎం.మల్లేశం
4. చిక్కడపల్లి ఎస్‌హెచ్‌వోగా ఎల్.మధుబాబు
5. అత్తాపూర్ ఎస్‌హెచ్‌వోగా ఎ.సీతయ్య
6. సైఫాబాద్ ఎస్‌హెచ్‌వోగా కె. నాగేశ్వర్‌రావు
7. సీసీఎస్ (డీడీ)కి టి.అశోక్‌కుమార్
8. లాలాగూడ ఎస్‌హెచ్‌వోగా బి. రవికిరణ్
9. సచివాలయ భద్రత విభాగానికి ఆర్. గోపి
10. చాంద్రాయణగుట్ట ఎస్‌హెచ్‌వోగా ఆర్. రవీందర్
11. ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బి. సత్యనారాయణ
12. మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌వోగా సి. శ్రీనివాస్
13. స్పెషల్ బ్రాంచ్‌కు ఈ. జంగయ్య
14. ఫలక్‌నుమా ఎస్‌హెచ్‌వోగా ఎం. అప్పలనాయుడు
15. స్పెషల్ బ్రాంచ్‌కు ఎన్.శ్రేయ
16. రాజేంద్రనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా పి.నవీన్‌కుమార్
17. సైబర్ క్రైమ్స్‌కు ఎం.సురేందర్
18. బోరబండ ఎస్‌హెచ్‌వోగా బి.రవికుమార్
19. ఐటీ సెల్‌కు ఎం.రామకృష్ణ
20. పంజాగుట్ట ఎస్‌హెచ్‌వోగా ఈ.జహంగీర్ యాదవ్
21. స్పెషల్ బ్రాంచ్‌కు జి.హరీశ్
22. బహదూర్‌పురా ఎస్‌హెచ్‌వోగా టి.శ్రీనాథ్‌రెడ్డి
23. ఆర్‌జీఐఏ అవుట్‌పోస్ట్ ఎస్‌హెచ్‌వోగా బి. కిరణ్‌కుమార్
24. సీఎస్‌డబ్ల్యూకు బి.మురళీధర్
25. మాదన్నపేట ఎస్‌హెచ్‌వోగా ఎస్కే. ముజీబ్-ఉర్-రెహమాన్
26. ట్రాఫిక్ అడ్మిన్‌గా పి.అంజనేయులు
27. కాచిగూడ డీఐగా కె.ఎం.రాఘవేంద్ర
28. గోషామహల్ టీటీఐగా ఎండీ.షకీర్ అలీ
29. ఆదిబట్ల ఎస్‌హెచ్‌వోగా ఎస్.రమేష్
30. మలక్‌పేట్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోగా కె.ఆదిరెడ్డి

# మహిళల భద్రతే ధ్యేయం

### వారం రోజుల్లో 146 మంది పిల్లల రక్షణ, 33 మంది ఆకతాయిల అరెస్ట్!




**శేరిలింగంపల్లి : జూలై 10, ( ప్రభాత ఉదయం)**

సమాజంలో మహిళలు, పిల్లల రక్షణే పరమావధిగా సైబరాబాద్ విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ విశేషంగా శ్రమిస్తోంది. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. సృజన నేతృత్వంలో కేవలం వారం రోజుల్లోనే షీ టీమ్స్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సంచలన విజయాలను నమోదు చేశాయి. బహిరంగ ప్రదేశాల్లో మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై షీ టీమ్స్ 114 డెకాయ్ (రహస్య) ఆపరేషన్లు నిర్వహించి, 33 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 34 పెట్టీ కేసులు నమోదు చేసి, మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే బాధితుల నుంచి వచ్చిన 13 ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకున్నారు.

**ఆపరేషన్ ముస్కాన్ 146 మంది పిల్లల రక్షణ**

బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ 'ఆపరేషన్ ముస్కాన్' ద్వారా 30 కేసులు నమోదు చేసి 146 మంది పిల్లలను (144 మంది బాలురు, ఇద్దరు బాలికలు) సురక్షితంగా రక్షించినట్లు డీసీ వివరించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా భార్యాభర్తల గొడవలను పరిష్కరించి 21 కుటుంబాలను తిరిగి ఒకటి చేశారు. దాదాపు 4,516 మందికి మానవ అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించారు. మహిళల హక్కులు




సమాజంలో మోసపోకుండా ఉండటానికి జాగ్రత్తల గురించి వివరించారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ కొన్ని చోట్ల మోసాలకు, వేధింపులకు గురవుతున్నరన్నారు. చట్టం కల్పించిన హక్కులపై అవగాహన పెంచుకోవడం, అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి వాటిని అడ్డుకోవచ్చని వివరించారు.శారీరక, మానసిక వేధింపుల నుండి, గృహ హింస నుండి రక్షణ పొందే హక్కు ప్రతి మహిళకు ఉందన్నారు. వేధింపుల గురైనప్పుడు బాధితురాలి వివరాలను గోప్యంగా ఉంచడం పోలీసుల బాధ్యత. జీరో ఎఫ్ఐఆర్ ద్వారా దేశంలో ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా ఫిర్యాదు చేయవచ్చని చైతన్య పరిచారు. పని చేసే చోట సమాన వేతనం, గౌరవప్రదమైన వాతావరణం పొందే హక్కు ఉందన్నారు. మహిళలకు ముఖ్యమైన సూచనలు జాగ్రత్తల గురించి తెలిపారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అపరిచిత వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించకండి. మీ వ్యక్తిగత ఫోటోలు, లొకేషన్ వివరాలను పబ్లిక్‌గా షేర్ చేయవద్దు. లోన్ యాప్‌లు, పార్ట్ టైమ్ జాబ్స్ పేరిట వచ్చే వాట్సాప్ లింకులను నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు.రాత్రి వేళల్లో ప్రయాణించేటప్పుడు వీలైనంత వరకు నమ్మకమైన వాహనాలను ఎంచుకోండి. మీ లైవ్ లొకేషన్‌ను కుటుంబ సభ్యులకు షేర్ చేయండి.వేధింపులు చిన్నవైనా, పెద్దవైనా సహించవద్దు. ప్రారంభంలోనే గట్టిగా ఎదిరించడం లేదా పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.మహిళలు, పిల్లల రక్షణ కోసం ప్రభుత్వం , పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. ఎలాంటి భయం లేకుండా అత్యవసర సమయం డైల్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 ఫోన్ చేయాలన డీసీపీ కె. సృజన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


## వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌ను

# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గ్రామాలలో వి పి ఓ అధికారులు రౌడీ షీటర్స్, సస్పెక్ట్ లపై నిఘా ఉంచాలి.లి**

**పిర్యాదుదారుల పాజిటివ్ స్పందనే పోలీస్ పనితీరును తెలియజేస్తుంది, ఆ దిశగా మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలి.లి**

**ఎన్ హెచ్ 44 లో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు**






పిర్యాదుదారుల నుండి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యత తో విధులు నిర్వహించాలని , ఎన్ హెచ్ 44 పై ప్రమాదాల నివారణకై విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుగ్గా చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అధికారులకు, సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ గారు శుక్రవారం ఇటిక్యాల పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొదటగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, అలాగే ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. వి పి ఓ అదిగికారులు గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షిటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, మరియు గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాలన్న ముందస్తుగా తెలుసుకునేందుకు అవకాశం ఉ ంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 – 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ –100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, సహ్యోగ్ పోర్టల్, నాట్ గ్రిడ్ పోర్టల్ , జి.ఆర్.ఎం, ఎం.ఆర్.ఎం. పోర్టల్ , హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉ పయోగపడుతుందన్నారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కిలోమీటర్ల ఎన్ హెచ్–44 రోడ్డు లో ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని సూచించారు. రోడ్ సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. చివరగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీలలో ఎస్పీ శ్రీనివాసరావు వెంబడి డి.ఎస్పీ మొగిలయ్య, అలంపూర్ సీఐ వి. ప్రదీప్ కుమార్, ఇటిక్యాల ఎస్సై రవి మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్కీ డైరెక్టర్ తోపాటు ఇతర అధికారులు..

## గచ్చిబౌలి 'ఎస్కీ'లో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్!

**రూ. వివరాలు వెల్లడించిన డైరెక్టర్ కల్నల్ హర్‌పాల్ సింగ్ గ్రేవల్.**

**వచ్చే ఏడాది నుంచి ఇంజనీరింగ్ కోర్సులు**

**శేరిలింగంపల్లి : జూలై 10, (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ ఐటీ హబ్ గచ్చిబౌలిలోని ప్రతిష్టాత్మక 'ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా' (ఎస్కీ) క్యాంపస్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది. గ్లోబల్ సదస్సులు, కార్పొరేట్ సమ్మిట్లు, సాంస్కృతిక ఉత్సవాలకు అనువుగా, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ సెంటర్‌ను నిర్వాహకులకు అందుబాటు ధరలకే అద్దెకు ఇస్తున్నట్లు ఎస్కీ డైరెక్టర్ కల్నల్ హర్‌పాల్ సింగ్ గ్రేవల్ ప్రకటించారు. అదేవిధంగా ఎస్కీలో ఈ ఏడాది నుంచి సరికొత్త డిప్లొమా కోర్సులు, వచ్చే ఏడాది నుంచి ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు..గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఎస్కీ) లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ కల్నల్ హర్‌పాల్ సింగ్ గ్రేవల్ మాట్లాడారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో సుమారు 72 వేల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో గ్రౌండ్ ప్లేస్ మొదటి, రెండవ అంతస్తులతో నిర్మించిన అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్ విశేషాలను ఆయన వెల్లడించారు. ఈ కన్వెన్షన్ సెంటర్ గ్లోబల్ సదస్సులు, కార్పొరేట్ సమ్మిట్లు, వార్షిక సమావేశాలు, నూతన ఉత్పత్తుల ఆవిష్కరణలతో పాటు విద్యా సంబంధిత సమావేశాలు, అవార్డుల బహుకరణ, సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణకు అత్యంత అనుకూలమైన వేదికగా నిలుస్తుందని డైరెక్టర్ తెలిపారు. సెంట్రల్లీ ఎయిర్ కండిషన్డ్, డాల్బీ డిజిటల్ సౌండ్ సిస్టమ్, భారీ హై–డెఫినిషన్ ప్రొజెక్షన్ స్క్రీన్, అత్యాధునిక ఆడియో విజువల్ సదుపాయాలతో కూడిన ఈ ఆడిటోరియంలో ఒకేసారి 800 మంది కూర్చునే సదుపాయం ఉంది. నాటక ప్రదర్శనలు, కార్పొరేట్ ప్రెజెంటేషన్లు, మల్టీమీడియా ఈవెంట్లకు ఇది ఎంతో అనువుగా ఉంటుంది.ఇందులో రెండు ప్రత్యేక సెమినార్ హాళ్లు, ఇండోర్ ఎగ్జిబిషన్ హాల్, టెక్నో హబ్ ఉన్నాయి. ఇక్కడ టెక్నో స్టార్టప్ మీటింగ్స్, ఆవిష్కరణల ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలను ఒకే సమయంలో నిర్వహించుకునే సదుపాయం కల్పించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు ఇది ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ప్రశాంతమైన క్యాంపస్ వాతావరణం, సులభమైన రాకపోకలు, విశాలమైన పార్కింగ్ స్థలం ఉన్న ఈ సెంటర్‌ను అత్యంత అందుబాటు ధరలకే అద్దెకు అందిస్తున్నట్లు ప్రకటించారు.1990లో ప్రారంభమైన 'ఎస్కీ' దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల ఇంజనీర్లకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అత్యుత్తమ శిక్షణ ఇస్తోందని కల్నల్ గ్రేవల్ తెలిపారు. బీహెచ్ఈఎల్, డి ఆర్ డి ఓ, హెచ్ సి ఎల్ , హెచ్ఐఎల్ , మిధాని, హెచ్ ఏ ఎల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఇంజనీర్లతో పాటు ప్రైవేట్ నిర్మాణ సంస్థల ప్రతినిధులకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సివిల్, ట్రాన్స్‌పోర్టేషన్, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ, ఎన్విరాన్‌మెంట్, పవర్ అండ్ ఎనర్జీ, మైనింగ్, ఐటీ సహా 12 ఇంజనీరింగ్ విభాగాల్లో ఏడాదికి దాదాపు 7 వేల మంది ఇంజనీర్లకు 450 శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.

**కొత్త కోర్సుల ప్రకటన:**

ఎస్కీలో స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ కింద 'జనరల్ మేనేజ్‌మెంట్', 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్' లలో రెండేళ్ల డిప్లొమా కోర్సులను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాదికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. అంతేకాకుండా వచ్చే విద్యాసంవత్సరం (వచ్చే ఏడాది) నుండి పూర్తిస్థాయి ఇంజనీరింగ్ కోర్సులను కూడా ప్రారంభించబోతున్నట్లు డైరెక్టర్ కల్నల్ హర్‌పాల్ సింగ్ గ్రేవల్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ అధికారులు రాజారావ్, లక్ష్మీకాంతరావు తదితరులు పాల్గొన్నారు.




## కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం తప్పని నిరీక్షణ

**కాసులిస్తేనే ధృవీకరణ పత్రాలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(ప్రభాత ఉదయం)**

విద్యా సంస్థల్లో ప్రవేశాలకైనా ఉద్యోగాల్లో చేరేందుకైనా కుల, ఆదాయ, స్థానిక ధృవీకరణ తప్పనిసరిగా ఉండాల్సిందే. ఈ అవసరాన్ని అవకాశంగా తీసుకుంటున్న రెవిన్యూ సిబ్బంది కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం కారణంగా సకాలంలో చేతికందక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అమ్యామ్యాల కోసమే కొందరు సిబ్బంది కావాలనే దరఖాస్తులను పెండింగ్లో ఉంచుతున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రతి పనికి రేటు నిర్దేశిస్తుండడంతో కేటిదొడ్డి మండల రెవిన్యూ కార్యాలయ అక్రమార్జనకు అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

**అధికారులు అలసత్వం**

పౌర సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది దళారులతో కుమ్మక్కవుతున్నట్లు టాక్ విన్పిస్తోంది. మీ సేవ ద్వారా వెళ్లే దరఖాస్తులను పరిశీలించి ధృవీకరణ పత్రాలను జారీ చేయాల్సిన అధికారులు అలసత్వం వహిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. దరఖాస్తుదారుడు నేరుగా వెళ్తే నిర్ధాక్షిణంగా దరఖాస్తులను రిజెక్ట్ చేస్తున్నారు. అదే దళారుల ద్వారా వెళ్తే వెంటనే పని అయిపోతుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. తహసీల్దార్ పర్యవేక్షణ సైతం అంతంత మాత్రంగానే ఉంటుండడంతో తహసిల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది ఆడిందే ఆట అన్నట్లుగా సాగుతోంది. కేటిదొడ్డి తహసీల్దార్ కరుణాకర్ ను వివరణ కోరగా జీపీఓలు సర్ ప్రక్రియలో కార్యక్రమంలో బిజీగా ఉండటం వల్ల ఆలస్యం జరుగుతోంది. అయిన కూడా విద్యార్థుల కుల అదాయం ఎక్కడ జాప్యం రాకుండా వెంటనే అప్రూవ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లాలో ప్రజా రవాణా సౌకర్యాలు మెరుగుపడాలి.**

**అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తే కఠిన చర్యలు.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(ప్రభాత ఉదయం)**

జిల్లాలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాలు ప్రారంభించేందుకు ఈనెల 14న ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, హామ్ రోడ్ల శంకుస్థాపనకు రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈనెల 13న జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శుక్రవారం తన ఛాంబర్ లో విద్యుత్, ఆర్ అండ్ బి, ఆర్టీసీ అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. మంత్రుల పర్యటనకు వేదికల అలంకరణ, ఇతర ఏర్పాట్లన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈదురు గాలులు, వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా వివిధ ప్రాంతాల మధ్యన కనెక్టివిటీ పెంచుతూ బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు.మారుమూల గట్టు నుంచి అలంపూర్ వరకు కూడా ప్రజల సౌకర్యార్థం బస్సులను నడిపేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయంలో బస్సులను నడపాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, డిఈ భాస్కర్, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, గద్వాల డిపో మేనేజర్ శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ బాల సరస్వతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బి ఎల్ ఓ నుంచి ఎన్యూమరేషన్ ఫారాన్ని తీసుకుంటున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి

## ప్రతి ఒక్కరు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఇవ్వాలి

**బీజేపీ మహిళా నేత మేకల వనితా రెడ్డి**

**బుద్వేల్, జూలై 10 (ప్రభాత ఉదయం)**

ఓటరు జాబితా లో పేరు తప్పకుండ నమోదు చేసుకోవాలని బీజేపీ మహిళామోర్చ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని వాటిని పూర్తి చేసి ఫోటో అతికించి తిరిగి బీఎల్ ఓ లకు అం దజేయాలన్నారు. శుక్రవారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ ప్లెసెంట్ పార్క్ ప్రాంత బీఎల్ఓ రేఖ , మేకల వనితారెడ్డికి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్ఐఆర్ నమోదు తో నే భవిష్యత్తులో ప్రయోజనాలు ఉంటాయన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఈ నెల 24 లోపు ఎన్యుమరేషన్ ఫారలను అందజేయాల్సి ఉంటుందన్నారు.

## ధరూర్ మండలంలో విద్యుత్ షాక్‌తో రైతు దుర్మరణం



**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామంలో వ్యవసాయ పొలంలో పని చేసుకుంటున్న రైతు ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌కు గురై సంఘటన స్థలంలోనే మృతి చెందారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుర్వ ఈశ్వరయ్య తన వ్యవసాయ పొలంలో సాగు పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో రైతులు చెందిన పొలం ఇనుప కంచె (ఫెన్సింగ్)ను ప్రమాదవశాత్తు పట్టుకోగ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. విద్యుత్ మోటార్ వైర్లు తెగి, ఆ ఇనుప కంచెపై పడి ఉండటంతో విద్యుత్ షాక్‌కు గురై ఈ ప్రమాదానికి గురయ్యాడు. సాగు పనుల బిజీలో ఉండి ఆ విషయాన్ని గమనించని ఈశ్వరయ్య, కంచెను తాకగానే తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు.మృతుడు ఈశ్వరయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చేతికి అందివచ్చిన యజమాని కళ్లముందే అనంత లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న ధరూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాని పోస్టుమార్టం నిమితం గద్వాల జిల్లా ఆసుపత్రి కి తరలించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608